



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 20, ఫిబ్రవరి 2026


# ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తా..

- మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత
- వైస్ చైర్మన్ గా కోనధని కుమార్



2 లో..



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

మధిర మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన సామినేని సుజాత చైర్ పర్సన్ గా అధికార బాధ్యతలు స్వీకరించారు. వైస్ చైర్మన్ గా కోన ధని కుమార్ నియమితులయ్యారు, 18వ వార్డు నుంచి పోటీ చేసి ఆయన విజయం సాధించారు. మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పదవీని వైశ్యులకు కేటాయించడంతో మధిర ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఉదయం 10.30గంటలకు చైర్ పర్సన్ వైస్ చైర్మన్ పాలకమండలి బాధ్యతలుచేపట్టారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్ పర్సన్ వైస్ చైర్మన్ లు పట్టణాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు,మధిర పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై కొలువుదీరిన నూతన పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## క్రమశిక్షణ సహనం దాతృత్వాల కలయికే రంజాన్ ఉపవాస లక్ష్యం

- ముస్లిం తమ సంపాదన నుండి జకాత్ చెల్లించడం అవశ్యకం
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి

2 లో..



## విద్యార్థులకు పోక్సో.. అత్యాచార చట్టాల పట్ల అవగాహన కల్పించాలి

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




2 లో..

## పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

- బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి
- ఎఫ్రీ చైల్డ్ రీడ్స్, ఎఫ్ఆర్ఎస్ అమలు పట్ల అధికారులకు ప్రత్యేక అభినందనలు
- పీఎం శ్రీ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించిన కేంద్ర జాయింట్ సెక్రటరీ



2 లో..

## "రూరల్ ఏసీపీ ని మర్యాదపూర్వకంగా కలిసిన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్!"




2 లో..

**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

ఎదులాపురం మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనిత , వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తెల్దారుపల్లి తమ్మినేని నవీన్ సహచర కౌన్సిలర్లతో కలిసి గురువారం రూరల్ మండల ఏసిపి ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## అశ్వారావుపేటలో బెట్టింగ్ సెగ

- వరల్డ్ కప్ నెపంతో పక్కదారి పడుతున్న యువత
-కేంద్రం బ్యాన్ చేసినా ఆగని జోరు
- సరికొత్త టెక్నాలజీతో అశ్వారావుపేటలో బెట్టింగ్ నెట్‌వర్క్
-తెరమరుగైన యాప్స్..
-తెరపైకి కొత్త దారులు...
బెట్టింగ్ ఏజెంట్ల మాయాజాలం





2 లో..

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– ఛత్రపతి శివాజీ మహారాజ్ 369వ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని మెయిన్‌రోడ్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ దగ్గర ఛత్రపతి యువసేన ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఏరియాను ఛత్రపతి శివాజీ చౌరస్తాగా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి పొడియం బాలరాజు, సమితి సింగారం సర్పంచ్ మాధవరావు, పున్నం బిక్షపతి,లింగంపల్లి రమేష్ ,మెరుగు రవీంద్రనాథ్ తదితరులు పాల్గొని ఛత్రపతి మహారాజ్ చేసిన సేవలను కొనియాడారు.అదే విధంగా ప్రతి ఒక్క భారతీయుడు ఛత్రపతి శివాజీ చూపించిన మార్గంలో నడవాలని ముఖ్యంగా యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని హైందవ ధర్మాన్ని కాపాడడంలో యువత ప్రత్యేక పాత్ర వహించాలని,కులాలకు మతాలకు ప్రాంతాలకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఛత్రపతి సాహస చరిత్రను తెలుసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. అదేవిధంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ నూతన విగ్రహం నిర్మించుకొనుటకు పట్టణ ప్రముఖులందరూ తమవంతుగా నిలబడాలని సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఛత్రపతి యువసేన అధ్యక్షులు దుర్గి బ్రహ్మ తేజ,సూత్రపు నాగభూషణం,కర్నేటి మారేష్, భోగ వెంకటేశ్వర్లు .కుంట రవికుమార్,ఉప్పల భాను ప్రకాష్ ,నిఖిల్, కట్టు నరేష్, పొడుపగంటి సాంబ, పోలోజు లోకేష్ చారి, చక్రి, దాసరి వెంకటేశ్వర్లు,గెరిటపు సుదర్శన్, బీర రమేష్, దూళిపూడి శివప్రసాద్, తదితర నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## రింగ్ రోడ్ సెంటర్‌లో రూ 90 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం

**–శంకుస్థాపన చేసిన చైర్మన్,వైస్ చైర్మన్**



అశ్వారావుపేటటౌన్, సూర్య (మేజర్ న్యూస్)– అశ్వారావుపేట మండల కేంద్రంలో రింగ్ రోడ్ సెంటర్ వద్ద రూ. 90 లక్షల వ్యయంతో నిర్మించబడనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రింగ్ రోడ్ సెంటర్‌లో తరచుగా ఎదురవుతున్న రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడమే ఈ పనుల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన తరువాత వాహనదారులు వ్యాపారులు స్థానిక ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను నాన్యతగా చేపడుతున్నామని మండల కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మాతృభూమి రక్షణకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి. సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య పాల్గొన్నారు.



## ఇల్లందులో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవం



ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–మరాఠా యోధుడు,హిందూ సామ్రాజ్య స్థాపకుడు,హిందూ హృదయ సామ్రాట్ శ్రీ శ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవం స్థానిక శివాజీ మహారాజ్ చౌక్‌లో శివాజీ యూత్ నాయకుడు రేవల్ల సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులు మామిడి జయప్రకాష్ మాట్లాడుతూ శివాజీ చరిత్ర,పోరాట పటిమ,వారి ఔన్నత్యం, వారి పాలన గురించి తెలియజేశారు. జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్ మాట్లాడుతూ శివాజీ స్ఫూర్తితో నేటి యువతరం మత్తు పదార్థాలకు, మొబైల్ ఫోన్ లకు బానిసలు కాకుండా తల్లితండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నత చదువులు చదివి వృత్తి,ఉద్యోగ రంగాల్లో దేశభక్తితో పనిచేసి దేశాన్ని ప్రపంచంలో ఉన్నత స్థానానికి తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో సాహితీ కళాశాల విద్యార్థులు,కన్వీనర్ గోపి కృష్ణ, విహెచ్ పి నాయకులు డీకే శ్రీనివాస్, వేముల రాజేశ్వర్ రావు,కీర్తి ప్రసాద్,జిల్లా నాయకులు పూణ్యా నాయక్ ,చుక్కా వెంకటేశ్వర్లు, రవి రాథోడ్ ,రాహుల్ నేత, రజత్ కోరి, రమేష్ నాయక్, ప్రశాంత్, చౌక్‌లోని వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ నాగేశ్వరరావు ఆకస్మిక మృతి

**–మిత్రుని పాడే మోసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**



ఇల్లందు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) –చిరకాల మిత్రుడు, శ్రేయోభిలాషి అయిన గుడివాడ నాగేశ్వరరావు ఆకస్మిక మృతి పట్ల ఇల్లందు ఎమ్మెల్యే కోరం కన కయ్య దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోశారు.ఇల్లందు జగదంబ సెంటర్లో షాలిమార్ హెయిర్ సెలూన్ యజమాని అయిన గుడివాడ నాగేశ్వరరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో ఖమ్మం లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందారు. మున్సిపల్ ఎన్నికల పనులన్నీ ముగించుకున్న అనంతరం విశ్రాంతి కోసం హైదరాబాద్ వెళ్ళిన కోరం కనకయ్యకు గుడివాడ నాగేశ్వరరావు మరణ వార్త తెలియడంతో హుటాహుటిన హైదరాబాద్ నుంచి బయలుదేరి ఇల్లందు చేరుకున్నారు. కడసారిగా అశ్రునయనాలతో తన బాల్యమిత్రుని పార్థివ దేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోశారు. ఈ సందర్భంగా ఆయన గుడివాడ నాగేశ్వరరావు తో తనకున్న అనుబంధాలను గుర్తు చేసుకుంటూ మంచి మిత్రుని కోల్పోయానని ఆవేదన చెందారు. 40 ఏళ్ల తన రాజకీయ చరిత్రలో జగదంబ సెంటర్లోని షాలిమార్ హైర్ సెలూన్ షాపు ఒక అడ్డగా ఉండేదని, ఎప్పుడు ఎక్కడికి వెళ్లి వచ్చినా కాసేపుఅక్కడ సేద తీరేవాడినని, ఊర్లో రాజకీయాలను, మంచి చెడులను గురించి నాగేశ్వరరావు తనతో చెప్పేవాడన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, ఏఎంసి చైర్మన్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ చైర్మన్ జానీ పాషా, ఇల్లందు బ్రాంచ్ మాజీ ఉపాధ్యక్షులు కళ్లెం కోటిరెడ్డి, కేంద్ర కమిటీ మాజీ సభ్యులు కొండూరి చిన్న, టిపిసిసి సభ్యులు ఎస్కే జానీ, గుడివాడ వీరభద్రం, నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించడమే నా లక్ష్యం

**–ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– సామాన్య కుటుంబాల మహిళల వివాహ సమయంలో ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని పథకాలు ఆ కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ అశ్వారావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. మండలానికి చెందిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఏదో ఒక విధంగా లబ్ధి చేకూర్చటానికి నిరంతరం పనిచేస్తున్నట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల నాయకులు, వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాలతో ఆట... అద్దె బస్సుల నిర్లక్ష్యం

## -మణుగూరు--కొత్తగూడెం మార్గంలో తప్పిన పెద్ద ప్రమాదం





అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా ఆధ్వర్యంలో ప్రైవేట్ కాంట్రాక్టర్ల ద్వారా నడుస్తున్న అద్దె బస్సుల నిర్వహణపై మరోసారి అనుమానాలు తలెత్తే ఘటన వెలుగులోకి వచ్చింది. మణుగూరు నుండి కొత్తగూడెం వెళ్లే ఆర్డినరీ బస్సులో జరిగిన సంఘటన ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు గురిచేసింది. వివరాల్లోకి వెళితే... మణుగూరు నుంచి కొత్తగూడెం వైపు బయలుదేరిన అద్దె బస్సులో సుమారు వందకు పైగా ప్రయాణికులు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడంతో బస్సు ఇప్పటికే నిండిపోయి ఉంది. అశ్వాపురం పెట్రోల్ బంక్ సమీపానికి చేరుకున్న సమయంలో బస్సు మధ్యభాగంలోని టైర్ల వద్ద నుంచి ఒక్కసారిగా భారీగా పొగలు రావడం స్థానికులు గమనించారు. ప్రమాదం సంభవించే సూచనలు కనిపించడంతో వెంటనే బస్సును వెంబడించి డ్రైవర్, కండక్టర్‌కు సమాచారం అందించారు. స్థానికుల అప్రమత్తతతో గోల్లగూడెం ఎస్ఆర్ఎల్పి కాల్వ సమీపంలో బస్సును ఆపగా, ప్రయాణికులు భయాందోళనకు గురై ఒక్కసారిగా బస్సు దిగి బయటకు పరుగులు తీశారు. సమయానికి గమనించకపోయి ఉంటే పెద్ద ప్రమాదం తప్పేదే కాదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ప్రైవేట్ కాంట్రాక్టర్ల ద్వారా నడుస్తున్న బస్సుల్లో సరైన మెయింటినెన్స్ లేకపోవడం, బ్రేక్ ఫెయిల్ అవ్వడం, డ్రమ్స్ స్టక్ అవ్వడం వంటి సమస్యలు తరచూ బయటపడుతున్నాయని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలం చెల్లిన వాహనాలను రోడ్లపై నడిపిస్తూ ప్రయాణికుల ప్రాణాలతో ఆటలాడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో మరోసారి ఆర్టీసీ ఉన్నతాధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నాణ్యత లోపాలు ఉన్న అద్దె బస్సులను తక్షణమే రద్దు చేసి, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల భద్రతను పక్కనపెట్టి లాభాల కోసం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రయాణికుల ప్రాణ భద్రతే ప్రధానమని గుర్తించి సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సమగ్ర సస్యరక్షణ పైన మానవ వనరుల శిక్షణ





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ రైతు వేదిక లో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రింత్వ వారి కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం (సిఐపిఎంసి) హైదరాబాద్ ఆధ్వర్యంలో రైతుల కు వరి, మొక్కజొన్న, ఇతర రబీ పంటలలో సమగ్ర సస్య రక్షణ పైన మానవ వనరుల శిక్షణ (హెచ్ఆర్‌డి) నిర్వహించినట్లు గురువారం వ్యవసాయ అధికారులు తెలిపారు. సిఐపిఎంసి హైదరాబాద్ ఇన్చార్జి వెంకటరెడ్డి, ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మాట్లాడారు. రైతుల కోసం కేంద్రీయ సమగ్ర సస్య రక్షణ కేంద్రం, హైద్రాబాద్ నుంచి చేపడుతున్న పొలంబడి, వంటి రెండు , ఐదు రోజుల వివిధ రకాల శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు. అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ శంకర్ మాట్లాడుతూ సమగ్ర సస్య రక్షణ పద్ధతులైన బంతి, ప్రొద్దు తిరుగు లాంటి ఎర పంటలు, తూనీగ, గొల్లభామ, పెంకు పురుగు, తేనెటీగ, సాలె పురుగు, అల్లిక రెక్కల పురుగు లాంటి మిత్ర పురుగులు, ట్రైకోగ్రామ గుడ్డు పరాన్న జీవుల గురించి వివరించి, రైతుల ద్వార మిత్ర పురుగు, శత్రు పురుగుల గ్రూప్ డైనమిక్స్ గ్రూప్ యాక్టివిటీ చేయించారు. హెన్నప్పగౌడ (ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్) విత్తన శుద్ధి ఉపయోగాలు గురించి వివరించి డెమో చూపించారు. వెంకట రెడ్డి ఎన్‌పిఎస్ఎస్ అనే కేంద్ర ప్రభుత్వ రూపొందించిన, మొబైల్ యాప్ సస్య రక్షణలో ఏ విధంగా వాడాలో వివరించారు. జిల్లావ్యవసాయ శాఖ అధికారి బాబూరావు మాట్లాడుతూ,రైతులు తప్పనిసరిగా, సమగ్ర సస్య రక్షణ పద్దతులు పాటించాలన్నారు. టేకులపల్లి మండల వ్యవసాయ అధికారి. అన్నపూర్ణ , వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రావణి , రమేష్‌లు రైతులకు మార్గదర్శనం చేశారు. క్షేత్ర ప్రదర్శనలో భాగంగా వ్యవసాయ క్షేత్రం లో, లింగకర్షక బట్టలు పెట్టి, వాటి వాడకాన్ని రైతులకు వివరించారు. మొక్కజొన్న పొలం లో మిత్రపురుగులైన రెడువిడ్ పురుగులను, ట్రై కోకార్డ్ లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో 100మంది వరకు రైతులు, పురుగుమందుల డీలర్లు, వ్యవసాయ శాఖఅధికారులు పాల్గొన్నారు.

## రైతులు సేంద్రియ ఎరువులను వాడి అధిక లాభాలు సాధించాలి

-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) - మారుతున్న పరిస్థితులను బట్టి రైతులు సేంద్రియ ఎరువులను వాడి అధిక దిగుబడులను సాధించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం మండలంలో లక్ష్మీపురం గ్రామంలో ఆదర్శ రైతు యారం లక్ష్మిరెడ్డి ఆర్గానిక్ ద్వారా పండించిన మిర్చి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్గానిక్ వినియోగం ద్వారా ఆరోగ్యంతో కూడిన ఆదాయం లభిస్తుందన్నారు. రైతులు ఒక పంట మీదనే ఆధారపడకుండా వివిధ రకాల పండ్లు, కూరగాయలు, ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు పొందవచ్చు అని సూచించారు. దీనితోపాటు తేనెటీగల పెంపకం చేపల పెంపకం వంటి అదనపు ఆదాయం వచ్చే పంటలపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్గానిక్ పంటలకు అంతర్జాతీయ మార్కెట్లో మంచి ధర లభిస్తుందన్నారు. రైతులు ప్రాణాంతకమైన రసాయనిక ఎరువులను విడనాడి సేంద్రీయ ఎరువులను ఉపయోగించి అధిక లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కెవికెఎస్ ప్రసాద్, వ్యవసాయ శాఖ ఏడి తాతారావు, ఎంపీడీవో జమలారెడ్డి ఇంటిలిజెన్స్ అధికారి అంజి బాబు, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాదం రమేష్ రెడ్డి, రైతులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## షావోలిన్ కుంగ్‌ఫులో ప్రతిభ చాటిన విద్యార్థులు



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్ ఫు, వూషూ, షావొలిన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా వారి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన 21వ స్టేట్ లెవెల్ ఇంటర్ స్కూల్ షావొలిన్ మరియు వూషూ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ లో మణుగూరు మరియు పినపాక కు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. విద్యార్థులు ప్రతిభ చూపించి విజయాలు సాధించడంలో కృషి చేసిన కుంగ్ ఫు మాస్టర్ రఫిక్ పాషా ను తల్లిదండ్రులు, పలువురు అభినందించారు. ఫామ్ విభాగంలో అండర్-13 లో ఎం.దివ్య శ్రీ,ఎస్. మన్విత,జె. హరిని,ఎన్.దీక్షిత, ఎస్. తనయ్ లు గోల్డ్ మెడల్ సాధించగా..వి.దీక్షిత్,వై. యమున, బ్రాంజ్ మెడల్స్ సాధించారు. అండర్ 10 లో టి.మోక్షిత్, బి.చేర్విక యాదవ్,కె. వేదేశ్,జి. గుణ, ఆర్.చేతన్,ఐ. జశ్వంత్,ఎస్. వరుణ్ తేజ్, కె.యతేంద్ర,జి. సంజయ్,పి.నైత్విక్, డి. దుండినాత్, పి.అరవింద్, ఎం. పవన్ నందన్ లు గోల్డ్ మెడల్స్ సాధించారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా, తెల్లం వెంకట్రావు



భద్రాచలం ఆర్సి సూర్య (మేజర్ న్యూస్)-భద్రాచలం అశోక్ నగర్ కొత్త కాలనీ, ఆదర్శ నగర్ కాలనీ, జిసిసి ఆఫీస్ దగ్గర పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన భద్రాచలం ఎమ్మెల్యే డా,ఎల్లం వెంకట్రావు, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికా బి, రాహుల్ తో కలసి బుధవారం శంకుస్థాపన చేసినారు. అనంతరం, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణను 14వ వార్డు మెంబర్ అశోక్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కారం దుర్గారావు, నిట్టా రాజు, చెంచు సుబ్బారావు, సున్నం భూలక్ష్మి, సున్నం ఈశ్వరి, జగ్గా కుమారి , మండల నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి పట్టణంలో గురువారం నాడు హిందూ సామ్రాజ్య స్థాపకుడు, మహా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని యువత, శివాజీ సేన బాధ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జయంతి సందర్భంగాశివాజీ మహారాజ్ చిత్రాలతో, కాషాయ జెండాలతో అలంకరించిన వాహనాలతో ర్యాలీ ఉత్సాహభరితంగా సాగుతూ "ఛత్రపతి శివాజీ మహారాజ్ కి జై" నినాదాలతో సత్తుపల్లి పట్టణం మారుమోగింది . ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా కొనసాగి ప్రజల్లో దేశభక్తి, ధైర్యం, స్వాభిమానం గురించి అవగాహన కల్పించింది. అనంతరం బోసు బొమ్మ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన



శివాజీ మహారాజ్ చిత్రపటానికి శివాజీ సేన బాధ్యులు పాలాభిషేకం నిర్వహించి పుష్పాంజలి ఘటించి మహారాజ్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, శివాజీ మహా రాజ్ పరాక్రమం, పరిపాలనా నైపుణ్యం, హిందూ ధర్మ పరిరక్షణలో ఆయన పాత్రను వివరించారు. యువత శివాజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయ కులు, సామాజిక కార్యకర్తలు, యువకులు మరియు మహిళలు పాల్గొని వేడుకలను విజయ వంతం చేశారు. మొత్తం కార్యక్రమం శాంతి యుత వాతావరణంలో ఉత్సాహంగా సాగింది.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS అమలు

**-: పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



ఖమ్మం (సూర్య బ్యూరో):

ఫిబ్రవరి 25 నుండి మార్చి18 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని 66 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు సెక్షన్ 163 దీచీూా యాక్ట్ –2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించనునట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# నేడు శివలింగం ప్రతిష్ట...

**-వేద పండితులతో ప్రత్యేక పూజలు**

**-మహా అన్నదాన కార్యక్రమం**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**





మండల పరిధిలోని కొనిజర్ల రెవిన్యూ పరిధిలో గల గ్రీన్ ల్యాండ్ ఎస్టేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శివలింగం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నారు.ఎస్టేట్ సంస్థ అధినేత గిరి ఆధ్వర్యంలో నిర్మించిన శివాలయశీలో శివలింగం, విగ్రహాలను ప్రతిష్టాపన కార్యక్రమం చేసే ముందు అమ్మపాలెం రాజ్య తండా గ్రామాలలో గల్లీ గల్లీ తిరుగుతూ లింగ మూర్తులకు వినాయక్ స్వామి తో పాటు శివ పార్వతుల అమ్మవారి విగ్రహాల్ని మంగళవారం ఊరేగించారు. కొనిజర్ల రెవెన్యూ అమ్మపాలెం తనికెళ్ళ రెవెన్యూ సమీపంలో ఏర్పాటు చేసిన అతి పెద్ద శివలింగశీ మండలంలోని కాకుండా జిల్లా వ్యాప్తంగా కూడ గుడి పైన ఏర్పాటు చేసిన శివలింగ ఆకారం ఎక్కడ కూడా కనిపించలేదని చూసిన ప్రతి ఒక్కరు కూడా ఆ నోట ఈ నోట అనుకుంటున్నారు.నేడు ప్రతిష్టించే శివలింగ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల సైతం అధిక సంఖ్యలో పాల్గొనే భక్తులకు సౌకర్యాలను ఏర్పాటు చేశారు. వినాయక పూజలు, నవగ్రహాల పూజలు, ఓం కార శక్తితో ఆ ప్రాంతం మొత్తం కూడా శివనామస్మరాలతో మారుమోగునున్నది.ప్రత్యేకపూజాల కార్యక్రమం అనంతరం పాల్గొన్న భక్తులందరికి కూడా తీర్థప్రసాదులతో పాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రీన్ ల్యాండ్ సంస్థ పెద్దలు తెలిపారు. నిర్వహించే ప్రత్యేక పూజ కార్యక్రమాల లో వేలాది మంది భక్తులుగా పాల్గొని స్వామికి కృపకు పాత్రులు కాగలరని అధినేత గిరి కోరారు.

# ఖమ్మం 1 టౌన్ నందు ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

భారతీయ జనతాపార్టీ 1టౌన్ అధ్యక్షులు గడిల నరేష్ ఆధ్వర్యంలో స్థానిక గుర్రాల బొమ్మ సెంటర్ (ముస్తఫానగర్ ) నందు ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు నిర్వహించటం జరిగింది . ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు విచ్చేసారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1630 సంవత్సరశీలో పూణే నందు షాహాజీ బోశీస్లె , జిజీయాబాయి కి జన్మించిన శివాజీ 1674 లో రాయిఘడ్ లో ఛత్రపతి గా పట్టాభిశిక్తుడు అయ్యాడు అని పరమత సహనం తొ అన్ని మతాలను గౌరవిస్తూ అందరివాడయ్యాడు అని తెలిపారు . 1 టౌన్ అధ్యక్షులు గడిల నరేష్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మరాఠా యోధునిగా హిందువుల ఆరాధ్యదైవం గా మొఘలులు దండయాత్ర నుండి భారత దేశం ను కాపాడి అందరి గుండెల్లో ఒక దైవం గా మెలిగాడని వారి ఆదర్శంగా తీసుకుని అందరూ వారి అడుగు జాడల్లో నడిచి ప్రతిఒక్కరు దేశం పట్ల ధర్మం పట్ల గౌరవంగా నడుచుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు , డోకూపర్తి రవీందర్ , దుద్దుకూరి వెంకటేశ్వర్లు , మందడపు ప్రభాకర్ రెడ్డి , పొట్టిమూతి జనార్దన్ , బండారు శ్రీను , విజయరాజు , సురేష్ గౌడ్ , బీజేపీ నాయకులు పాలేపు రాము , పొట్టిమూతి వాణి , బొడ్ల శ్రీను , కడుదుల ప్రభాకర్ , బాలి బిందు , లోడంగి సత్యనారాయణ , మరిమెల్ల రామకృష్ణ , పార్వతి , మహీందర్ సింగ్ , కృష్ణ చారి , అశోక్ , మహేష్ , శేఖర్ మరియు హిందూ బంధువులు నాయకులు పాల్గొన్నారు .

# రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

గ్రామాలకు వెళ్లే రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని అడవి మల్లెల, సూరయ్య బంజర్, కేఎం బంజర్, తెలగారం గ్రామస్తులు అకిలపక్ష నాయకులతో కలిసి తహసిల్దార్ వీరభద్ర నాయక్ కి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో వివరిస్తూ... లంక సాగర్ క్రాస్ రోడ్డు నుండి తెలగారం వరకు వెళ్లే రోడ్డు మార్గం గత మూడు సంవత్సరాలుగా నిర్మాణం చేపట్టకపోవడంతో వాహన దారులు అనేక ప్రమాదాలకు గురవుతున్నారు. దుమ్ము ధూళితో గ్రామంలో శ్వాసకోశ సంబంధ వ్యాధులతో బాధపడుతున్నారు. రోడ్డు మార్గం ఇబ్బందికరంగా ఉండడంతో బస్సులు కూడా రావడం లేదు. ఇప్పటికే అనేక ప్రమాదాలతో పలువురు గాయాల పాలయ్యారని పేర్కొంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే రోడ్డు మార్గం నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత మందడి అశోక్ కుమార్, సిపిఎం నేత చలమాల విఠల్రావు, సీపీఐ నేత పొదిలి భాస్కర్, బాధిత గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# పెరిగిన నీలాద్రిశ్వర స్వామి ఆలయ ఆదాయం

**-నీలాద్రిశ్వర స్వామి వారి కానుకలు లెక్కింపు.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



నీలాద్రిశ్వర ఆలయ స్వామి వారికి భక్తుల నుండి రికార్డు స్థాయిలో ఆదాయం చేకూరింది. పల్లి మండలంలోని నీలాద్రిస్వరు ని ఆలయంలో స్వామివారి హుండీలలోని కానుకులను గురువారం లెక్కించారు. మహాశివరాత్రి మూడు రోజులపాటు జరిగిన మహాశివరాత్రి జాతర వేడుకలలో భక్తుల ద్వారా భారీ మొత్తంలో ఆదాయం సమకూరింది. స్వామివారి హుండీ ద్వారా రూ.11.20 లక్షలు, బహిరంగ వేలంలో రూ. 7.08 లక్షలు, సేవా రుసుముల ద్వారా రూ. 10.32 లక్షలు, దుకాణాల ద్వారా రూ.2.60 లక్షలు మొత్తంగా 31.18లక్షలు ఆదాయం చేకూరింది. గత సంవత్సరం ఆదాయం రూ. 2.60 లక్షలు ఆదాయం రాగా ఈ వేడుకల్లో అదనంగా రూ 3.54 లక్షలు ఆదాయం పెరిగింది. సందర్భంగా ఎఈ రజనీకుమారి మాట్లాడుతూ... మహాశివరాత్రి వేడుకలు విజయవంతంగా ముగిసాయని అన్నారు. అందుకు సహకరించిన పోలీసు, అటవీ, వైద్య శాఖలు, అలాగే ప్రైవేటు సెక్యూరిటీ, సింగరేణి, మునిసిపాలిటీ వర్కర్లు, శానిటైజేషన్ సిబ్బంది అందించిన సేవలకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. భ్రమరాంబిక సేవా సమితి నుండి280 మంది వాలంటీర్లు అన్ని విభాగాలలో తమ సేవలను స్వచ్ఛందంగా అందించారని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలి





**- ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమి జీవశక్తి పెరుగుతుంది**

**- మల్లవరం రైతు వేదిక లో ప్రకృతి వ్యవసాయం పై అవగాహనా సదస్సు,- ఏ.డి.ఏ ఎస్. విజయ్ చంద్ర**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**


కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ వ్యవసాయ శాఖచే మధుర మండల పరిధిలోని మల్లవరం గ్రామములో మల్లవరం క్లస్టర్ నందు గురువారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో మధిర ఏడిఏ ఎస్ విజయ్ చంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో భూమి చాలా నిస్సారంగా మారిందని, ఇప్పటికైనా రైతులు మేల్కొని ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమి జీవశక్తి పెరుగుతుందని నీటి నిలువలు,మట్టి నాణ్యత మెరుగుపడుతుందని ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని పంటకు మంచి గిరాకీ ఉంటుందని సూచించారు. వైరా కేవీకే శాస్త్రవేత్త ఫణి శ్రీ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయానికి జీవ ఎరువులు ,వర్మీ కంపోస్ట్, గోమూత్రం, పుల్లటి మజ్జిగ, బ్రహ్మాస్త్రం, ద్రవ జీవామృతం, దశపర్ణిక అస్త్రం, నీమాస్త్రం, అగ్ని అస్త్రం ఆధారిత శీఘ్రకరకాలు వాడాలని చెప్పినారు. ఒకేసారి మొత్తంగా ప్రకృతి వ్యవసాయం చేయడం కష్టమని మెల్లిమెల్లగా మొదలు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కనకం సాయి దీక్షిత్ , గ్రామ సర్పంచ్ లక్ష్మి ఉపేందర్ , ఏ ఈ ఓ లు జిష్ణు, గురుమూర్తి మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరై రోడ్డు ప్రమాదంలో దుర్మరణం

**- అదుపుతప్పి డ్రైనేజీని ఢీ కొట్టిన బైక్**

**- తీవ్ర గాయాలతో యువకుడు మృతి**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





పెనుబల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు దుర్మరణం చెందాడు. పెనుబల్లి గ్రామంలో కొత్తగూడెం వైపు వెళ్లే జాతీయ రహదారిపై నాగమల్లేశ్వర ఆలయం సమీపంలో ఎర్రగుంట వైపు వెళుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి డ్రైనేజీ ని ఢీ కొట్టడంతో వాహనదారుడు తీవ్ర గాయాలతో యువకుడు మృత్యువాత చెందాడు. మృతుడు ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ఎండపల్లికి చెందిన బద్రె వంశీగా గుర్తించారు. సత్తుపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ గా విధులను నిర్వహిస్తున్న మృతుడికి భార్య సంవత్సర కుమార్తె ఉన్నారు. ఇటీవల తోటి డ్రైవర్ మిత్రుడు పెనుబల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ రాయల జయప్రకాష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతని దశదినకర్మకు హాజరై ఎర్రగుంట లోని తన అత్తవారింటికి బైక్ పై వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసు కుందని తన స్నేహితులకు తెలియజేశారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన వంశీకి సిపిఆర్ చేసి ప్రాథమిక చికిత్స అందించారు. వెంటనే అదే 108వాహనంలో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు.

# రాయితీపై వ్యవసాయ యంత్రాలు

**- వినియోగించుకోవాలన్న వ్యవసాయ శాఖ**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



రాయితీపై వ్యవసాయ రోటావేటర్లు, ట్రాక్టర్ పనిము ట్లు 2025- 26 ఆర్థిక సంవత్స రానికి గానూ, వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా అందిస్తామని వ్యవసాయ శాఖ ప్రకటన ద్వారా తెలియజేశారు. పెను బల్లి మండలానికి రాయితీపై 7 రోటావేటర్లు ట్రాక్టర్ పనిముట్లకు బడ్జెట్ అందిందని తెలిపారు. వ్యవసాయ యంత్రాలు అవసరమైన రైతులు ది.20.02.2026 సాయంత్రం 5 గంటలలోపు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి, వ్యవసాయ అధికారి కార్యాలయం రైతు వేదిక పెనుబల్లి నందు దరఖాస్తు ఫారంతో పాటు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (వ్యవసాయ నిమిత్తము మాత్రమే), ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం ( జిరాక్స్), పాసుపోర్ట్ ఫోటోలు 2 అందజేయాలని తెలియజేశారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని పెనుబల్లి మండల వ్యవసాయ అధికారి ఏవీఎస్ ప్రసాద్ రాజు తెలియజేశారు.

# మహిళా అభివృద్ధికి సహకరించండి

**-పుర చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 19 :**

మహిళా అభివృద్ధికి సహకరించాలని మున్సిపాలిటీ నూతన చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి పట్టణ కమిషనర్ రామ దుర్గారెడ్డి మెప్మా టిఎంసి నరేష్ లను మున్సిపాలిటీ రిసోర్స్ పర్సన్లు గురువారం కోరారు .పట్టణ పరిధిలోని 17 సమాఖ్యలలో ఉన్న రిసోర్స్ పర్సన్ లు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని రిసోర్స్ పర్సన్ లకు గత ఏడు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని అట్టి సమస్యను పరిష్కరిస్తానని త్వరలో జీవనోపాదుల కొరకు రుణ సౌకర్యం పట్టణంలోని అర్హత కలిగిన మహిళల కొరకు స్త్రీ నిధి బ్యాంకు లింకేజీ చిరు వ్యాపారులు కు రుణాలు అందించేందుకు అధికారులతో మాట్లాడి వారి ఆర్థిక అభివృద్ధికి శాఖ పరంగా తోడ్పాటు అందిస్తానని అన్నారు. పట్టణంలో ఎలాంటి విభేదాలు లేకుండా సమన్వయంగా మహిళల అభివృద్ధికి కృషి చేయాలని రిసోర్స్ పర్సన్లను కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్నా సరే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు ,మండల నాయకులు దామాల దయాకర్ రావు ,రిసోర్సు జొన్నలగడ్డ కుమారి, అనూష, శివనాగలక్ష్మి, పద్మ ,లక్ష్మి, సాహెదా బేగం, మంగమ్మ, కృష్ణకుమారి, పుష్ప రమ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .ప్రజాపక్షం న్యూస్ కల్లూరు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలి

**-గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీనీ పటిష్ట పరచాలి**

**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లా అనుబంధ సంఘ జిల్లా కమిటీలు,మండల, పట్టణ, గ్రామ కమిటీలు వేసి పార్టీని పటిష్ట పరుస్తూ ప్రజాపాలన గావిస్తున్న ప్రభుత్వ పథకాల గురించి వివరించాలని తద్వారా పార్టీని పటిష్ట పరచాలని దిశా నిర్దేశం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు, శాసనసభ సభ్యులు అందరూ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. అదే విధంగా సర్పంచ్ ఎన్నికలలో 70 శాతం పైన,మున్సిపాలిటీ ఎన్నికలలోవంద శాతం గెలుపు సాధించామని, శ్రేణులు అందరు కలిసి కట్టుగా పని చేయటం వలన మంచి ఫలితాలు సాధించామని అదే విధంగా రాబోవు యమ్ పి టి సి, జెడ్ పి టి సి ప్రాదేశిక ఎన్నికలలో మంచి ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.



# త్రివేణిలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

ఖమ్మం పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ త్రివేణి స్కూల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ పూలమాల అలంకరించి శివాజీ మహారాజ్ గారి గొప్పతనం గురించి పిల్లలకు వివరించడం జరిగింది. శివాజీ మహారాజ్ 17 ఏళ్ల చిరుప్రాయంలోనే అనేక యుద్ధాలను చేస్తూ మొఘలుల దురాగతాలకు చరమగీతం పాడుతూ భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన శివాజీ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి ఎంతో స్ఫూర్తిదాయకమని మనమంతా అతని అడుగుజాడల్లో నడవాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# సైబీరియా అతిథుల సంరక్షణ మనందరి బాధ్యత:

**– జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్**





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ , ఫిబ్రవరి 19:**

సైబీరియా నుండి వేల మైళ్ల దూరం ప్రయాణించి చింతపల్లి గ్రామానికి వలస వచ్చిన అరుదైన పెయింటెడ్ స్టార్క్ (ఎర్రకాళ్ల కొంగల) సంరక్షణపై అటవీ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు జిల్లా అటవీ అధికారి డియఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఎఫ్డీఓ శ్రీ కృష్ణ ప్రసాద్ మరియు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావులతో కలిసి గురువారం చింతపల్లి గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు.



**క్షేత్రస్థాయి పరిశీలన:**

అధికారులు బైనాక్యులర్ల సహాయంతో పక్షుల ఆవాసాలను, గూళ్లు కట్టుకున్న తీరును మరియు ఆహార లభ్యతను నిశితంగా పరిశీలించారు. పక్షులు సురక్షితమైన వాతావరణంలో ఉన్నందుకు వారు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు గ్రామస్తులతో కలిసి పక్షుల వలస చరిత్ర, ప్రకృతి సమతుల్యతలో వాటి పాత్రపై చర్చించారు.

**గ్రామస్తులకు ముఖ్య సూచనలు:**

ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ, పక్షుల రక్షణకు సంబంధించి గ్రామస్తులు ఈ క్రింది నియమాలను పాటించాలని కోరారు: 1. చెట్ల నరికివేత నిషేధం: పక్షులు నివసించే చెట్లను నరకడం లేదా కొమ్మలు విరగ్గొట్టడం చట్టరీత్యా నేరం. 2. శబ్ద కాలుష్యం వద్దు: పక్షులను భయపెట్టేలా రాళ్లు వేయడం, పెద్దగా అరవడం లేదా బాణసంచా కాల్చడం చేయకూడదు. 3. దూరం పాటించండి: గూళ్ల వద్ద సెల్ఫీలు దిగడం, పక్షులకు అతి సమీపంలోకి వెళ్లడం వంటివి చేయకూడదు. 4. సమాచారం అందించండి: గాయపడిన పక్షులు లేదా నేల రాలిన గుడ్లు కనిపిస్తే వెంటనే అటవీ అధికారులకు తెలియజేయండి.

**చెరువు అభివృద్ధి �=> భవిష్యత్ ప్రణాళిక:**

చింతపల్లి చెరువు అభివృద్ధికి అటవీ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని డీఎఫ్ఓ తెలిపారు. ముఖ్యంగా చెరువు సమీపంలో ఉన్న సీఏ ల్యాండ్‌ను రాబోయే రోజుల్లో ఈ కొంగలకు మరింత అనువైన సహజ ఆవాస ప్రాంతంగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

**గ్రామస్తులు పాటించవలసిన జాగ్రత్తలు:**

కోతుల సమస్యను తగ్గించడంలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమైనది:ఆహారం వేయకండి: రోడ్లపై లేదా ఇంటి ముందు కోతులకు ఆహారం వేయడం వల్ల అవి మనుషులపై ఆధారపడటం అలవాటు చేసుకుంటాయి. ఇది వాటిని మరింత దూకుడుగా మారుస్తుంది.

చెత్త నిర్వహణ : తిని పారేసిన ఆహార పదార్థాలను రోడ్లపై వేయకుండా, మూత ఉన్న డబ్బాల్లో ఉంచాలి. కోతుల కారిడార్లు: కోతులు రాకుండా గ్రిల్స్ వంటివి ఏర్పాటు చేసుకోవడం. ఈ సందర్భంగా డియఫ్ఓ మాట్లాడుతూ, పక్షుల ఆవాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా గ్రామస్తులు సహకరించాలని కోరారు. అలాగే, స్థానిక సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ కోరిన విధంగా గ్రామంలోని కోతుల సమస్య పరిష్కారానికి అటవీ శాఖ తరపున ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, తక్షణ చర్యలు తీసుకుంటామని డీఎఫ్ఓ హామీ ఇచ్చారు."మన గ్రామాన్ని నమ్ముకుని వేల మైళ్ల దూరం నుండి వచ్చిన ఈ పెయింటెడ్ స్టార్క్ (ఎర్రకాళ్ల కొంగల) అతిథులను కంటికి రెప్పలా కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత." –అన్నారు

# ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**–బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో నేటి తరం ముందుకు సాగాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ సూచించారు. శివాజీ జయంతి వేడుకలను నేలకొండపల్లి లో హిందువులు,హిందు సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు,ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొలుత పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ప్రసాదం వితరణ కార్యక్రమం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సామ్రాజ్యం ను సాధించిన గొప్ప యోధుడు,మంచి పరిపాలకుడన్నారు. ఆయన చూపిన దైర్యసహాసాలు ఎందరికో స్ఫూర్తిదాయకం అన్నారు. మత సహానం పాటించటమే కాకుండా మహిళలకు రక్షణ కల్పించారని అన్నారు.ఈ కార్యక్రమంలో హిందువులు పాగర్తి సుధాకర్,రవికుమార్, మల్లెబోయిన గోవిందరావు,బాజా రామకృష్ణ,సూరపల్లి జ్ఞాన రత్నం,కే స్వామిదాస్,కొండ హర్షవర్ధన్,కందరబోయిన గోపి,తంగేళ్ల సతీష్,జల్లా సురేష్,కే అప్పారావు, తేజావత్ మల్కా అర్జున్,వెలిగేటి గిరి,కందరబోయిన వెంకటరమణ,భూలక్ష్మి, రమాదేవి,మూడు రమేష్,ఉదయ్,నాగరాజు,వీరు నాయక్, పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 50 పడకల ఆసుపత్రిగా ఆప్డ్‌కు ప్రతిపాధనలు

**–జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి**

**–డాక్టర్.రాజశేఖర్ రెడ్డి**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక 30 పడకల ఆసుపత్రి నుంచి 50 పడకల ఆసుపత్రిగా అఫ్ గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాధనలు కోరినట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె.రాజశేఖర్ గౌడ్ పేర్కొన్నారు.మండలం కేంద్రం లోని సీహెచ్సీ ని గురువారం ఆకస్మికంగా తనీఖీ చేశారు.పలు రికార్డులను పరిశీలించారు. రోగుల వద్దకు వెళ్లి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను కలియ తిరిగి పరిశీలించారు.ఈ సందర్భంగా తనను కలిసిన విలేకర్ల తో ఆయన మాట్లాడుతూ...నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ ను అప్గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర రెవిన్యూ,గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు ప్రభుత్వం వివరాలు కోరినట్లు తెలిపారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం అఫ్ గ్రేడ్ కు సంబంధించిన వివరాలను పంపించినట్లు తెలిపారు. జిల్లాలో అత్యధికంగా రోగుల సంఖ్య కలిగిన నేలకొండపల్లి సిహెచ్సి ని 50 పలకల ఆసుపత్రిగా చేయాల్సిన అవసరం ఉందని తాము కూడా రిఫర్ చేసినట్లు పేర్కొన్నారు.దీనివలన వైద్యులు,సిబ్బంది,బడ్జెట్ అన్ని పెరుగుతాయని అన్నారు. దీంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్యశాల అందించేందుకు అవకాశం ఉందని తెలిపారు.శస్త్ర చికిత్సలు, ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. ఇందుకు అవసరమైన మెటీరియల్ను కొనుగోలు చేసేందుకు 15 లక్షలతో అన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు.ప్రజలు ప్రభుత్వ హాస్పిటల్స్ ను వినియోగించుకోవాలని సూచించారు. కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ ఆస్పటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్.మంగళ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన విద్యుత్ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి

**–క్రీడలు సంస్కృతిక కార్యక్రమాలు**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఘనంగా ముగిసిన విద్యుత్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడా మరియు సంస్కృతిక కార్యక్రమాలు విజయంగా పూర్తి అయినది వివిధ విభాగాలలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు రాష్ట్రస్థాయిలో ప్రకటించడం జరిగింది. బాబు నాయక్ జనరల్ సెక్రెటరీ వి. రాంబాబు గారు సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ ఓ.ఎం.సి. ఖమ్మం శ్రీనివాస చారి సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ ఖమ్మం ఆపరేషన్ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ ఆఫీసర్ ఎన్ జగన్నాథం ఏ.ఇ. మరియు డి.ఈలు వి.కృష్ణారావు నాగరత్నం సి.హెచ్. రామకృష్ణ భక్త రామదాసు కళాక్షేత్రం నందు జరిగిన సభ ప్రసంగించారు. అనంతరం బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమం జరిగింది ఈ బహుమతులు ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతి తృతీయ బహుమతిలో సాంస్కృతిక కార్యక్రమంలో గెలుపొందిన పురుషులు, మహిళా క్రీడాకారులకు వివిధ విభాగంలో సత్కరించి బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది దీనికి న్యాయ నిర్ణేతలుగా అద్దేపల్లి వెంకట శివరామకృష్ణ శాస్త్రి, సురభి కొండలరావు సింధూరి కంబాల శ్రీనివాసరావు వ్యవహరించినారు. ఈ కార్యక్రమంలో అవుట్ డోర్ సెక్రెటరీ పి.వి. అప్పారావు, ఇండోర్ సెక్రెటరీ అశోక్ కోశాధికారి, సాంస్కృతిక సెక్రటరీ డి. సాంబశివరావు, మహిళా ప్రతినిధి జి.కవిత, సురేష్, సురేందర్ రెడ్డి, ఓవరాల్ టోర్నమెంట్ ఇంచార్జ్ గుడిమెట్ల మధు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.













# కట్ల సంతోష్ ను సన్మానించిన :- కిరాణా సంఘం



వైరా సూర్య ఆర్సి :--

వైరా పట్టణ కిరాణా సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ సన్మాన కార్యక్రమం. వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ గా నియమితులు కాబడ్డ కట్ల సంతోష్ ను కిరాణా సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు బుధవారం రాత్రి ఘనంగా సన్మానించడం జరిగింది వర్ద సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కిరాణా కుటుంబ సభ్యుడైన కట్ల సంతోష్ కు కాంగ్రెస్ పార్టీ మంచి అవకాశాన్ని కల్పించిందని దీని ద్వారా తన రాజకీయ ఎదుగుదలకు ఈ వైస్ చైర్మన్ పదవి ఉపయోగపడుతుందని, వైరా పట్టణ ప్రజల అవసరాలను తీరుస్తూ మంచి పరిపాలన అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కిరాణా సంఘం సభ్యులు వనమా మల్లికార్జునరావు, దారా జగన్మోహన్రావు, దారా కృష్ణారావు, గజ్జల కృష్ణ, తెల్లాకుల శ్రీనివాసరావు, వనమా వెంకటేష్, వాజీ నేపల్లి కోటేశ్వరరావు, పద్మనాభ సత్యనారాయణ, రాయపూడి నారాయణ, కేశ రామారావు, ఎల్ కే డి బాబు, తడికమల్ల శ్రీను, రాయపూడి సత్యం, తల్లాకుల సందీప్, సంక శ్రీను, వేముల కిషోర్, దారా కృష్ణ తదితరులు పాల్గొన్నారువైరా పట్టణ కిరాణా సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ సన్మాన కార్యక్రమం. వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ గా నియమితులు కాబడ్డ కట్ల సంతోష్ ను కిరాణా సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు బుధవారం రాత్రి ఘనంగా సన్మానించడం జరిగింది వర్ద సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కిరాణా కుటుంబ సభ్యుడైన కట్ల సంతోష్ కు కాంగ్రెస్ పార్టీ మంచి అవకాశాన్ని కల్పించిందని దీని ద్వారా తన రాజకీయ ఎదుగుదలకు ఈ వైస్ చైర్మన్ పదవి ఉపయోగపడుతుందని, వైరా పట్టణ ప్రజల అవసరాలను తీరుస్తూ మంచి పరిపాలన అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కిరాణా సంఘం సభ్యులు వనమా మల్లికార్జునరావు, దారా జగన్మోహన్రావు, దారా కృష్ణారావు, గజ్జల కృష్ణ, తెల్లాకుల శ్రీనివాసరావు, వనమా వెంకటేష్, వాజీ నేపల్లి కోటేశ్వరరావు, పద్మనాభ సత్యనారాయణ, రాయపూడి నారాయణ, కేశ రామారావు, ఎల్ కే డి బాబు, తడికమల్ల శ్రీను, రాయపూడి సత్యం, తల్లాకుల సందీప్, సంక శ్రీను, వేముల కిషోర్, దారా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ రోడ్ విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలి - వై విక్రమ్




ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

ఖమ్మం రైల్వే స్టేషన్ రహదారి వెడల్పు విస్తరణ పనులు ఇరువైపులా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని జూవీ పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. జూవీ పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రైల్వే స్టేషన్ రోడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ దాదాపు సంవత్సరం నుంచి రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి అని, ఇంతవరకు రెండు వైపులా రోడ్ విస్తరణ పనులు పూర్తి చేయకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు.నగరం అంతా విస్తరణ పెరగటం ఫలితంగా రైల్వే స్టేషన్ కు వచ్చే ప్రయాణికులు సంఖ్య రోజూ వేలాది మంది ఈ రోడ్ పై ప్రయాణం చేస్తున్నారు అని, ప్రధానంగా ట్రాఫిక్ సమస్య కూడా తలెత్తే పరిస్థితి ఏర్పడింది అని తెలిపారు. రోడ్ విస్తరణ చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేశామని, నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత రైల్వే స్టేషన్ రోడ్ కు మార్కింగ్ పెట్టి సంవత్సరం అవుతున్నా ఒకవైపు మాత్రమే షాపింగ్ కాంప్లెక్స్ కూల్చారు అని, రెండు వైపు రోడ్ విస్తరణ పనులు శ్రీనివాస్ థియేటర్ దగ్గరకు వచ్చిన తర్వాత పనులు నిలిచిపోయాయి అని ఆరోపించారు. ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు కు లొంగకుండా రెండు వైపులా రోడ్ విస్తరణ చేయాలని డిమాండ్ చేశారు. సగం పనులు మాత్రమే చేయడం ఫలితంగా రైల్వే స్టేషన్ రోడ్ ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుంది అని ఆరోపించారు. తక్షణం కార్పొరేషన్ కమిషనర్, మేయర్, మంత్రి జోక్యం చేసుకుని రోడ్ విస్తరణ పనులు వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ జబ్బర్, దొంగల తిరుపతిరావు, భుక్యా శ్రీనువాసురావు, షేక్ నాగులు మీరా, కార్పొరేటర్ యర్రా గోపి, బోడపట్ల సుదర్శన్, షేక్ ఖయ్యాం, వజేనేపల్లి శ్రీనువాసురావు, షేక్ మెహిరిన్నీసా బేగం , పి. నాగ సులోచన, కూరపాటి శ్రీనువాసురావు, షేక్ ఇమామ్, జి భద్రం, పోతురాజు బాలరాజు , భాగం అజిత, నాగశెట్టి గిరి, షేక్ బాబు , నాగరాజు , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**-హిందువులంతా ఐక్యంగా ఉండాలని పిలుపు**

**-హిందువులు ఐక్యంగా లేకుంటే భారత దేశం మరో పాకిస్థాన్, బంగ్లాదేశ్ అవ్వడం ఖాయం**

**-శాంతియుత వాతావరణంలో శివాజీ మహారాజ్ శోభాయాత్ర నిర్వహించమంటున్న హిందువాహిని నిర్వాహకులు**

ఖమ్మం, సూర్య టౌన్ న్యూస్

ఖమ్మం నగరంలో శివాజీ మహారాజ్ 396 వ జయంతి శోభాయాత్ర ఘనంగా నిర్వహించామని హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు బోయిన సందీప్ తెలిపారు. హిందువులు అంతా ఐక్యంగా ఉండాలని లేనిచో, మన దేశం కూడా మరో పాకిస్థాన్, బంగ్లాదేశ్ లా తయారవుతుంది అన్నారు.శివాజీ మహారాజ్ హిందూ ధర్మము కోసం చేసిన యుద్ధాల గురించి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకుని పని చేయాలని సూచించారు. ఇందు యువతలను లవ్ జిహాద్ పేరుతో పెద్ద ఎత్తున మతం మార్చుతున్నారని, దానికి అడ్డుకట్ట వేయకపోతే హిందూ ధర్మం అంతరించి పోతుందని అన్నారు. తల్లి తండ్రులు కూడా తమ పిల్లలకు హిందూ ధర్మం బోధించాలని, పిల్లలకు ధర్మం బోధించకపోతే లవ్ జిహాద్ కేసులు ఎక్కువ అవుతుంటాయన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుక



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

శాంతియుత మార్గంతో ఎంతోమందిని ఆదుకున్న మహా గొప్ప వీరుడు చత్రపతి శివాజీ యొక్క 354వ జయంతి వేడుకలను మండలంలో నిర్వహించారు. అమ్మపాలెం చిన్నగోపతి గ్రామాలతో పాటు పలు గ్రామాలలో శివాజీ యొక్క జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.గురువారం ఏర్పాటుచేసిన శివాజీ జయంతి సందర్భంగా చిన్నగోపతి గ్రామంలో ర్యాలీని గ్రామ సర్పంచ్ సవళ్ల నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గ్రామాలు ఏర్పాటుచేసిన కార్యక్రానికి పలువురు హాజరై శివాజీ యొక్క గొప్పతనాన్ని ఆయన చేసిన సేవను గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సవళ్ల ముత్తయ్య,ఆల్లూరి వెంకటేశ్వర్లు,చెల్ల నరసింహారావు, నోముల.జనార్ధన్,ఆంగిరిక ఆదినారాయణ,పొట్లపల్లి రవి,పగడాల. ముత్తయ్య,చల్లా లక్ష్మీనారాయణ,గూదే ఏకేశ్ రావు,యల్లారావు, తిరుమలరావు నరేష్, యూత్ పిల్లలు పాల్గొని జయంతి వేడుకను విజయవంతం చేశారు.

# సీనియర్ జర్నలిస్టు ముక్తి సాంబశివరావు జ్ఞాపకార్థం బీరువా వితరణ

**-బీరువాను వితరణగా వ్యవసాయ శాఖకు అందజేసిన కుటుంబీకులు**



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

సీనియర్ జర్నలిస్టు ముక్తి సాంబశివరావు జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు వ్యవసాయ శాఖకు 10,000 రూపాయలు విలువచేసే బీరువాను వితరణగా అందజేశారు. ముక్తి సాంబశివరావు ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతి చెందిన సంఘటన పాఠకులకు తెలిసిందే. వారి జ్ఞాపకార్థం వారి సతీమణి జ్యోతి తండ్రి ముత్తయ్య చెల్లి విజయ లు వ్యవసాయ శాఖకు తమ వంతు సహకారంగా బీరువాను అందించాలని మానవ దృక్పథంతో వితరణగా అందజేశారు ఈ సందర్భంగా పలువురు కుటుంబీకులను సాంబశివరావు జ్ఞాపకార్థం వితరణగా అందించినందుకు అభినందించారు ఈ సందర్భంగా సాంబశివరావు తండ్రి అయిన ముత్తయ్యను వ్యవసాయ శాఖ ఏవో బి తారా దేవి ఏఈఓ వేదితలు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయనను ప్రత్యేకించి అభినందించారు సేవా దృక్పథం కలిగిన వారు అరుదగా ఉంటారని వారిని ఆదర్శంగా తీసుకొని దాతలు ముందుకు వచ్చి వ్యవసాయ శాఖకు అవసరమైన వాటిని వితరణగా అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

# దివ్యాంగ చిన్నారుల విజయాలు అందరికీ స్ఫూర్తిదాయకం

-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- దివ్యాంగ చిన్నారుల విజయాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. హైదరాబాద్ నగరంలోని గవర్నమెంట్ కాలేజీ ఫిజికల్ ఎడ్యుకేషన్, దోమలగూడ లో నిర్వహించిన దివ్యాంగ విద్యార్థుల రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. వివిధ విభాగాలలో మొత్తం 16 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో 11 మంది ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకుని జిల్లాకు గౌరవం తీసుకువచ్చారు.రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించిన దివ్యాంగ చిన్నారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడీఓసీ కార్యాలయం కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విజేతలకు మెడల్స్, సర్టిఫికేట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు . శారీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం ఆదర్శప్రాయమని అన్నారు. దివ్యాంగ చిన్నారుల విజయాలు సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, ఇటువంటి రాష్ట్రస్థాయి పోటీలు వారికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి జిల్లాకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.రాష్ట్రస్థాయి పోటీలలో భద్రాచలం మండలానికి చెందిన జైస్వవి డిస్కస్ త్రోలో ప్రథమ బహుమతి సాధించగా, అదే మండలానికి చెందిన చాతుర్య ద్వితీయ స్థానం పొందారు. దమ్మపేట మండలం నుండి శశిముఖ శ్రీ హర్షవర్ధన్ 50 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ బహుమతి సాధించారు. కొత్తగూడెం పట్టణానికి చెందిన మొహమ్మద్ ఆసిఫ్ షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం సాధించగా, చరణ్ డిస్కస్ త్రోలో ద్వితీయ బహుమతి సాధించారు. లక్ష్మీదేవిపల్లి మండలం నుండి అనురాధ లాంగ్ జంప్‌లో ద్వితీయ బహుమతి సాధించగా, మ్యూజికల్ చైర్ పోటీలో ప్రథమ బహుమతి పొందారు. చుంచుపల్లి మండలం నుండి సాయిచరణ్ లాంగ్ జంప్‌లో తృతీయ స్థానం సాధించారు. మణుగూరు ప్రాంతానికి చెందిన భవాని లెమన్ అండ్ స్పూన్ పోటీలో ద్వితీయ బహుమతి, అనిత తృతీయ బహుమతి సాధించారు.మొత్తం నాలుగు ప్రథమ, నాలుగు ద్వితీయ, మూడు తృతీయ స్థానాలతో జిల్లా దివ్యాంగ విద్యార్థులు 11 పతకాలను సాధించి విశేష ప్రతిభ చాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి, సెక్టోరియల్ అధికారులు యస్.కె. సైదులు, ఎన్. సతీష్ కుమార్, సమ్మిళిత శిక్షకులు సిద్దయ్య, శ్రీరామ్, రామారావు, పద్మావతి, శుభకర్, నాగలక్ష్మి, జానకి, నాగశ్రీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి రఘురాం రెడ్డి ఆదర్శప్రాయుడు

–రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

– పాల్వంచలో ఘనంగా రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు



పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిలి ఆదర్శప్రాయుడని,ఉత్తమ పార్లమెంటేరియన్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాత పాల్వంచ లోని కొత్వాల స్వగృహంలో ఎంపి రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలను కొత్వాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,బర్త్ డే కేక్‌ను కట్ చేసి,స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన పంచాయితీ మున్సిపల్ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ గా అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారన్నారు.ఈ కార్యక్రమంలో 46 డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి,33 డివిజన్ కార్పొరేటర్ బానోత్ బాలు నాయక్, మాజీ జడ్పీటీసీ ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మదార్,కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, యర్రంశెట్టి మధు,షేక్ భాషా, అలెక్స్, నరిగే సుజాత, భవాని, అంజయ్య, సత్తిపండు, నారాయణరావుపేట ఉప సర్పంచ్ సంతోష్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ బాబుకు ఆత్మీయ సత్కారం పట్ల హర్షం



భద్రాచలం ఆర్‌సి,సూర్య (మేజర్‌న్యూస్)-భద్రాద్రి కళా భారతి 24వ అంతరాష్ట్ర నాటికల పోటీలలో భాగంగా ఈ ఆదివారం జరగనున్న ముగింపు కార్యక్రమంలో భద్రాచలం పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు ,స్వర్ణనంది అవార్డ్ గ్రహీత సురేష్ బాబు,తోటమళ్ల ఆత్మీయ సత్కారానికి ఎంపికవడం పట్ల నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి ,దుర్గా అశోక్ ట్రెజరర్ సిద్దూ, పిఆర్‌టియూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధనుకొండ శ్రీనివాసరావు, కె .వి .రమణ మండల అధ్యక్షులు బి.కృష్ణ లు ఒక ప్రకటన హర్షం వ్యక్తం చేశారు .ప్రముఖ సినీనటులు గౌతం రాజు, సినీ నటి బిగ్ బాస్ రన్నర్ అప్ తనూజ లతో పాటు సురేష్ బాబు సొంత గడ్డ పై సన్మానం అందుకోబోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

## వంతెన పనులు వేగవంతం చేయండి

-నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)- రామానుజవరం,కొత్త మల్లేపల్లి గ్రామాల మధ్య నిర్మాణంలో ఉన్న సుమారు రూ.2 కోట్ల వంతెన పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం పరిశీలించారు. మండలంలోని రామానుజవరం నుండి కొత్త మల్లేపల్లి గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో ఈతరువాయి వాగుపై సుమారు రూ.2 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న వంతెన నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించి పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా, వంతెన బలంగా మరియు దీర్ఘకాలం నిలిచేలా ఉండాలని సూచించారు.వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందుగానే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల మధ్య రాకపోకలకు ఈ వంతెన ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, నిర్ణీత గడువులో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అధికారులు పనులను వేగవంతం చేసి గడువులోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ నాయకులు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీదేవి మెడికల్స్ నాగేశ్వరరావు దాతృత్వం

-నిరుపేద మహిళ ఇంటి నిర్మాణానికి రూ 1లక్ష సాయం




మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- ప్రస్తుత పరిస్థితుల్లో ఒక మనిషికి గాని,ఒక కుటుంబానికి గాని భారీ స్థాయిలో ఆర్థిక సాయం అందించడం అనేది అరుదుగా చూస్తున్నాం..వింటున్నాం.కానీ మణుగూరు పట్టణానికి చెందిన శ్రీదేవి మెడికల్స్ ముత్తంశెట్టి నాగేశ్వరరావు అందరికీ సుపరిచితులు లయన్స్ క్లబ్ ద్వారా జెడ్.సి చైర్మన్ గా కొనసాగుతూ అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్నారు.కానీ ఒక నిరుపేద కుటుంబమైన సంతపురి మంగ భర్త రాజు ఇంటి నిర్మాణం కోసం రూ 1లక్ష సాయమందించారు. స్వయంగా ఇంటి నిర్మాణంలో పడుతున్న ఇబ్బందులు చూసి తన దాతృత్వాన్ని చాటారు. ఛాటర్ ప్రెసిడెంట్ పిల్లారి హరిబాబు, లయన్స్ క్లబ్ ఆఫ్ విజన్ ప్రెసిడెంట్ బి సురేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు సెక్రటరీ ఎం శ్రీనివాసుల ద్వారా సాయం అందించారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రేణుక చౌదరి రూ.10 లక్షల విరాళం

కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)-కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రహరీ గోడ నిర్మాణం నిమిత్తం రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి రూ.10లక్షలను విరాళాన్ని అందజేశారు. గ్రంథాలయ అభివృద్ధి కోసం సహాయం కోరగా, ఆమె వెంటనే స్పందించి ఈ మొత్తాన్ని అందజేయడం పట్ల గ్రంథాలయ వర్గాలు కృతజ్ఞతలు తెలియజేశాయి.ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ విద్యాభివృద్ధి పట్ల ఉన్న ఆసక్తి, నిరుద్యోగ యువత మరియు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తన వంతు బాధ్యతగా ఈ సహకారం అందించారని తెలిపారు.ప్రహరీ గోడ నిర్మాణంతో గ్రంథాలయానికి భద్రత పెరిగి, పాఠకులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.అనంతరం కార్యదర్శి కే. కరుణ కుమారి హర్షం వ్యక్తం చేస్తూ రేణుకా చౌదరి ఉదారతకు కొత్తగూడెం ప్రజలు, పాఠకులు రుణపడి ఉంటారని చెప్పారు.ఈ కార్యక్రమం లో ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్, గ్రంథపాలకురాలు జీ. మణి మృదుల,విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ సహాయంపై ఆనందం వ్యక్తం చేశారు.



# పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలి

**– సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం**





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో పోడు భూముల సమస్యపై సిపిఐ ఆధ్వర్యంలో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం హాజరై మాట్లాడారు.గత 30,40 సంవత్సరాల క్రితం నుండి సాగు చేసుకుంటున్న పేద గిరిజన, గిరిజనేతర రైతులపై ఫారెస్ట్ అధికారులు దాడులు చేయడానికి పూనుకోవడం సరైనది కాదన్నారు. పల్లె గ్రామాలలో పేద రైతులు తమ కుటుంబాలను పోషించుకోవడం కోసం ఎన్నో అష్ట కష్టాలు పడి పోడునరకి సాగు చేసుకుని వారి కుటుంబాలను పోషించుకుంటూ జీవనం గడుపుతున్న వారి భూములలో మొక్కలు నాటుతామని, ట్రెంచ్ కొడతామని, అడ్డు వస్తే పోలీస్ కేసులు పెట్టి జైల్లో పెడతామని రైతులను బెదిరించటం. మానుకోవాలన్నారు.2022–23లో సర్వే చేసిన గిరిజన, గిరిజనేతర పేద రైతులందరికీ పట్టా హక్కులు కల్పించాలన్నారు.ప్రభుత్వం, అధికారులు పోడు సాగుదారులకు హక్కులు కల్పించకపోవడం వల్లనే ఫారెస్ట్ అధికారులు రైతులపై దౌర్జన్యానికి పూనుకుంటున్నారని, సర్వే చేసిన భూములకు పట్టాలు ఇస్తాం అని కానీ– ఇవ్వం అని కానీ ప్రభుత్వం ఎటు తేల్చకముందే అట్టి భూముల పైకి ఫారెస్ట్ అధికారులు వెళ్లి రైతులను భయభ్రాంతాలకు గురి చేయడం దారుణమన్నారు.వెంటనే ప్రభుత్వం పోడు సాగుదారులకు హక్కులు కల్పించాలని ఫారెస్ట్ వారికి ప్రజలకు మధ్య వైరుధ్యం నెలకొల్పే విధంగా తెలంగాణ ప్రభుత్వం వ్యవహరించకూడదని అన్నారు. సిపిఐ జిల్లా నాయకులు ఇట్టి వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు కొంగర అప్పారావు,పార్టీ, ప్రజాసంఘాల నాయకులు అమృత రావు, రవీందర్, దేవేందర్, సతీష్, పూనెం రమేష్, వజ్జ వెంకన్న, వి వాసు, కారెగట్టు సర్పంచ్ వి బాబు,సారయ్య, గురేష్, వెంకట ముత్యం, చెన్నయ్య, సురేష్, రాజేష్, సోనారి, సుక్కారావు, బి ఉపేందర్ రెడ్డి, రాము,పాల్గొన్నారు.

# నేడు ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి 15వ వార్షికోత్సవం




**–నవభారత్ నేత్ర వైద్య కేంద్రం లో 28వేల ఉచిత కంటి ఆపరేషన్లు**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో ఇబ్బంది పడవద్దు అనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఎల్. వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, నవభారత్ నేత్ర వైద్య కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వెలుగుగా నిలిచింది. పాల్వంచలో నవభారత్ సహకారంతో నవ నగర్ లో 2011 ఫిబ్రవరి 19న ఈ సంస్థను నెలకొల్పారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఈ సంస్థ ఆధ్వర్యంలో 5.40 లక్షల మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా 56వేల మందికి పైగా శస్త్ర చికిత్సలు నిర్వహించారు. వారిలో 27,728 మందికి ఉచితంగా శస్త్ర చికిత్స చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అనునిత్యం 215 మందికి పైగా జిల్లా నుంచి కాకుండా పొరుగు జిల్లాల నుంచి కంటి వ్యాధి గ్రహస్తులు ఈ ఆస్పత్రికి వచ్చి కంటి పరీక్షలు నిర్వహించుకుంటున్నారు. ఆర్థిక స్తోమత లేకుండా నిరుపేదలైన వారికి పైసా ఖర్చు లేకుండా ఉచితంగా కంటి పరీక్షలు చేసి వారికి చూపు ప్రసాదించడం వీరి లక్ష్యం. ఆస్పత్రిలో అధునాతనమైన సుమారు కోటి విలువగల ఎక్యూమెంట్ తో కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ వంటి నగరాలతో సమానంగా కంటి పరీక్షలో నిర్వహించి శస్త్ర చికిత్సలు చేయడంతో విశేష ఆదరణ పొందింది. సంపన్నుల నుంచి సామాన్యుల వరకు ఇక్కడే కంటి వైద్య చికిత్స పొందుతున్నారు.ఈ కేంద్రానికి అనుసంధానంగా జిల్లా వ్యాప్తంగా 10 సబ్ సెంటర్లను (సుజాత నగర్, జూలూరుపాడు, తల్లాడ , కల్లూరు, టేకులపల్లి, ఎల్లందు, చంద్రుగుండ, మణుగూరు, అశ్వాపురం, చర్ల) ఏర్పాటు చేసి మారుమూల గ్రామాలకు సైతం సేవలను విస్తృత పరుస్తున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సెంటర్ ఛాంపియన్ డా. ఆదిత్య కపూర్, మరియు డా.హార్దిక్, డా. అనూష, డా.నికితా చౌదరి, డా ఐశ్వర్య శశి, డా. రాజేష్ పాల్ మరియు నవభారత్ నేత్ర వైద్య కేంద్రం అడ్మినిస్ట్రేటర్ దేవిచందర్ రావు,హైదరాబాద్ నుండి విచ్చేసిన అసిస్టెంట్ డైరెక్టర్ నరేష్ రావు, రీజనల్ హెడ్ సందీప్ రావు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

–నిరుపేదలకు ఉచిత వైద్యం

దేవిచందర్ రావు అడ్మినిస్ట్రేటివ్ అధికారి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎల్ వి ప్రసాద్ వైద్యశాల నిర్మించడం ఇక్కడ ఉన్న ప్రజలకు ఒక వరం లాంటిది.కంటి చూపు తగ్గి రుగ్మలతో ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి ద్వారా నిర్వహిస్తున్నామని వారికి సైతం కార్పొరేట్ స్థాయిలో తక్కువ ఖర్చుతో అన్ని రకాల కంటి పరీక్షలు అందజేస్తున్నామన్నారు.

# శ్రీనివాసగిరి కళ్యాణ ప్రచార రథం ప్రారంభం

**–కళ్యాణం పోస్టర్లను ఆవిష్కరించిన ట్రస్ట్ చైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు**





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచలోని శ్రీనివాస కాలనీలోని శ్రీనివాసగిరి (గుట్ట) లో మార్చి నెలలో జరగబోవు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం పాదాల మండపము వద్ద స్వామివారి ప్రచార రథానికి పూజలు నిర్వహించి ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొత్త వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రచార రథం పాల్వంచ పట్టణ, పరిసర ప్రాంతాలలో తిరుగుతూ స్వామి వారి బ్రహ్మోత్సవాల వివరాలను ప్రజలకు తెలయచేయడం జరుగుందని తెలియచేసారు.అనంతరం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వాయిస్, గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ చైర్మన్ కొత్త వెంకటేశ్వర్లు, అధ్యక్షులు డాక్టర్ బిక్కసాని వెంకటేశ్వరరావు, కోశాధికారి సబిళ్ళ గోవిందరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల లక్ష్మీనాదారి, పట్టణ ప్రముఖులు గొర్రెపాటి రమేష్, జమ్ముల సీతారామ రెడ్డి, తిరుమల రమేశ్, భక్త సమాజ మండలి అధ్యక్ష కార్యదర్శులు ఊకే భద్రయ్య, తాటికొండ శ్రీలత, సలహాదారులు వంకదారు నరసింహ కుమార్, గౌరవ అధ్యక్షులు పసుమర్తి వెంకటేశ్వర్లు, ఆలయ ప్రధాన అర్చకులు తోలేటి నగేష్ శర్మ, అర్చకులు ఆరుట్ల ఫణిరజ దార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రామకృష్ణ, సహాయ కార్యదర్శి ఏటుకూరి నరేష్, ప్రదార కార్యదర్శి జిన్నే రమేష్, సేవాదళ్ అధ్యక్ష కార్యదర్శులు కొండ్రు శివ, పరిశిక కిరణ్, మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు నిడమనేని అనూష, రేనాటి స్రవంతి, భక్త సమాజ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడ్ని,పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా

అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్)–మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు టూము సత్యనారాయణ ఇటీవల హైదరాబాదు యశోద హాస్పిటల్ లో గుండెకు శాశ్వత చికిత్స చేయించుకుని ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను మాజీ శాసనసభ్యులు, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సత్యనారాయణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, మండల ప్రధాన కార్యదర్శి మరి మల్లారెడ్డి, కందుల కృష్ణ అర్జునరావు, ఉప సర్పంచ్ చలమల్ల శివారెడ్డి గద్దల రామకృష్ణ, కంచుకట్ల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి రహదారుల భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం



**– ప్రమాదాల నివారణకు పటిష్ట కార్యాచరణ**
**–మాదకద్రవ్యాల అరికట్టుకు కట్టుదిట్ట చర్యలు**
**– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రహదారుల భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్ష నిర్వహించి, ప్రమాదాలకు గల కారణాలు, నివారణ చర్యలపై విస్తృతంగా చర్చించారు.జిల్లా వ్యాప్తంగా 38 బ్లాక్ స్పాట్లు, 62 ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జాతీయ రహదారి 30లో చంద్రుగొండ మండలం తిప్పనపల్లి యూ–టర్న్ వద్ద ఐదు ప్రమాదాలు నమోదైన నేపథ్యంలో వాటి కారణాలను సమగ్రంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శ్రీ ఇంక్లైన్, అశ్వరావుపేట, నారావారిగూడెం, ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపం, సుజాతనగర్, చుంచుపల్లి, అశ్వాపురం, మణుగూరు, దుమ్ముగూడెం తదితర ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు.ఫిబ్రవరి నెలలో ఇప్పటివరకు 24 ప్రమాదాలు నమోదైనట్లు వెల్లడిస్తూ, వాటి కారణాలను విశ్లేషించి తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మణుగూరు, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం, భద్రాచలం ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆటోమేటిక్ ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా లైన్స్, సైన్ బోర్డులు, సూచికల ఏర్పాటు కోసం అవసరమైన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.అదేవిధంగా ప్రతి నెల జిల్లాలో నమోదవుతున్న ప్రమాదాల వివరాలను పోలీస్, రవాణా, వైద్యశాఖల సమన్వయంతో సేకరించి నేషనల్ హైవే ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రమాదాలలో మృతిచెందిన వారి వివరాల ఆధారంగా అత్యవసర వైద్యసేవలను బలోపేతం చేయాలని సూచించారు. అశ్వరావుపేట పరిధిలో అంబులెన్స్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దమ్మపేట, అల్లపల్లి, అన్నపురెడ్డిపల్లి రహదారులపై బోలార్డుల ఏర్పాటు, రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు చేపట్టాలని సూచించారు. వర్షాకాలానికి ముందు జిల్లా వ్యాప్తంగా రహదారుల మరమ్మత్తులు పూర్తి చేయాలని, మణుగూరు ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చే పనులు తక్షణం చేపట్టాలని ఆదేశించారు.ఎన్‌సిసి విద్యార్థులతో నెలలో రెండుసార్లు రహదారి భద్రతపై అవగాహన ర్యాలీలు నిర్వహించాలని, పాఠశాలలు, కళాశాలలో ఓవర్ స్పీడ్ వల్ల జరిగే ప్రమాదాలపై వీడియో ఆధారిత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. రహదారి నిర్మాణాలకు పెండింగ్‌లో ఉన్న అటవీ శాఖ అనుమతులపై నివేదిక అందించాలని ఆదేశించారు.అనంతరం జిల్లా స్థాయి మాదకద్రవ్య నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమ రవాణా, సాగు, వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద అత్యాధునిక సాంకేతిక పరికరాలతో నిశిత తనిఖీలు నిర్వహించేందుకు అవసరమైన యంత్రాల ఏర్పాటుపై నివేదికలు సమర్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించి డి–అడిక్షన్ సెంటర్లకు తరలించి తగిన కౌన్సిలింగ్ అందించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏరియా ఆసుపత్రుల్లో డి–అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు చర్యలు చేపట్టాలని, తొలి దశలో కొత్తగూడెం ఏరియా ఆసుపత్రిలో డి–అడిక్షన్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు.పోలీస్ శాఖ నిర్వహిస్తున్న చైతన్యం కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టి ప్రజలను భాగస్వామ్యం చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో గుడుంబా తయారీ, వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు,ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాస్, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నళిని జిల్లా రవాణా శాఖ అధికారి, పోలీస్ శాఖ అధికారులు, అటవీశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవేస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ భద్రాద్రి సేవలు ప్రశంసనీయం

**–ఇంచార్జ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హవీలా...**




భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)–గ్రీన్ భద్రాద్రి మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో పాల్గొన్న వక్తలు పర్యావరణం పట్ల అవగాహన కొరకు విద్యార్థులకు అనేక అంశాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పామరాజు తిరుమలరావు వివిధ పర్యావరణ మరియు అటవీ చట్టాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత అన్నారు. గ్రీన్ భద్రాద్రి సంస్థ గత 14 ఏళ్లుగా భద్రాచలం పట్టణంలో వేల మొక్కలు నాటి పట్టణాన్ని పచ్చదనంగా మారుస్తున్నారని, గ్రీన్ భద్రాద్రి సేవలు ప్రశంసనీయం అని ఇన్చార్జి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హవీలా అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తిప్పన సిద్ధులు, పర్యావరణ వేత్త గోళ్ళ భూపతిరావు, డా. పి.విజయరావు, రామరాజు లెక్చరర్లు సుధాకర్, శ్రీనివాస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాచారం గ్రూప్ సభ్యులు చేయూత

**–చిన్నారి వైద్యానికి 43,000/– వేలు ఆర్థిక సాయం**
**–ఎస్ఐ రామకృష్ణ చేతల మీదుగా పాప తల్లిదండ్రులకు అందజేత**

భద్రాచలం ఆర్ సి సూర్యా (మేజర్ న్యూస్)– భద్రాచలం పట్టణానికి చెందిన వెలిశాల అభిలాష్, స్రవంతి లకు "నిత్య శ్రీ" అనే మూడు (3) సంవత్సరాల పాప ఉంది. పాప పుట్టిన మూడవ నెల నుండి తలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతుంది. అభిలాష్ గోదావరి కరకట్ట వద్ద ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్నాడు.అద్దె ఇంట్లో ఉంటూ అవస్థలు పడుతూ పాపకు వైద్యం చేపిస్తున్నాడు. ఈ విషయం తెలిసిన సమాచారం గ్రూప్ అడ్మిన్ (ఆంధ్రప్రభ జర్నలిస్ట్) రాజా కిరణ్ సభ్యుల సహకారంతో 43,000/– వేల నగదును, గురువారం స్థానిక కిరణ్ ఫ్లెక్స్ షాప్ వద్ద పట్టణ ఎస్ఐ రామకృష్ణ చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ... 2018 నుంచి గ్రూప్ ద్వారా సేవ కార్యక్రమాలు చేస్తున్న గ్రూప్ సభ్యులకు, అడ్మిన్ రాజా కిరణ్ కొనియాడారు. ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని చిన్నారి పేద పిల్లలకు అండగా నిలవాలని ఆయన సూచించారు. చిన్నారి పాప వైద్యానికి సహకరించిన సమాచారం గ్రూప్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కుంజా సంతోష్, మీసాల గోపి, నాగరాజు, ప్రసాద్ పులి తో పాటు పలువురు పాల్గొన్నారు.'



## నల్లగట్ల వీరయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ సేవ

**–లయన్స్ క్లబ్ ఆఫ్ స్టార్ ప్రెసిడెంట్ సత్య ప్రకాష్ చేతుల మీదుగా ప్రారంభం**

అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–అశ్వాపురం మండల కేంద్రానికి చెందిన నల్లగట్ల వీరయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ సేవను ఘనంగా ప్రారంభించారు. ఈ సేవలను మణుగూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్టార్ ప్రెసిడెంట్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో మణుగూరు, అశ్వాపురం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమయానికి వైద్యసహాయం అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే లక్ష్యంతో ఈ సేవను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ అంబులెన్స్ సేవను అందుబాటులోకి తీసుకువచ్చిన నల్లగట్ల వీరయ్య మెమోరియల్ సంస్థకు మండల ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజలకు అత్యవసర సమయంలో అండగా నిలిచే ఈ సేవ సమాజానికి ఎంతో ఉపయోగకరమని స్థానికులు అభిప్రాయపడ్డారు.



## రాష్ట్ర స్థాయి దివ్యాంగ పిల్లల ఆటల పోటీలో సత్తా చాటిన "అనురాధ"

**–అభినందించిన ఎంఈఓ కృష్ణయ్య**



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – ఈనెల 17న జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి దివ్యాంగ పిల్లల ఆటల పోటీల్లో మండలంలోని చాతకొండ హై స్కూల్ చదువుచున్న విద్యార్థిని అమేరా అనురాధ భద్రాద్రి జిల్లా తరఫున పాల్గొని సత్తా చాటింది. రాష్ట్రస్థాయి షాట్ పుట్ విభాగంలో – రన్నర్ గా లాంగ్ జంప్ విభాగంలో –రన్నర్ గా మరియు మ్యూజికల్ చైర్ లో విన్నర్ గా నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహుమతి ప్రధానోత్స కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి పి. కృష్ణయ్య, ఎంపీపీ ఎస్ ఇందిరానగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. తిరుపతమ్మ పాల్గొని అనురాధను అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పిల్లల అభివృద్ధికి ఆటల పోటీలు ఎంతగానో తోడ్పడుతాయని తమ దివ్యంగాత్వాన్ని జయించి రాష్ట్రస్థాయిలో బహుమతిని తెచ్చుకోవడం లక్ష్మీదేవిపల్లి మండలానికి మంచి పేరు తీసుకొచ్చినందుకు అనురాధను ప్రత్యేక అభినందనలు తెలిపారు.అదేవిధంగా తిరుపతమ్మ మాట్లాడుతూ పిల్లల వికాసాభివృద్ధికి ఆటల పోటీలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. లక్ష్మీదేవి పల్లి మండలం స్పెషల్ ఎడ్యుకేటర్ జంగం సుమన్ మాట్లాడుతూ పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆట పోటీల యందు తమ ప్రతిభను చూపెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జానకి ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా జిల్లా నుంచి పాటిస్పేట్ చేసినటువంటి అందరి పిల్లలలో మన అనురాధనే మన జిల్లాకు ఎక్కువ బహుమతులు తీసుకొచ్చిందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్పి స్వప్న,ఉపాధ్యాయులు ఏ నందిని, ఎం మురళి, నాగరాణి , సి అర్ పి నాగరాజు ఉపాధ్యాయులు, అండ్ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ





**–భద్రాచలం ఎమ్మెల్యే డా, తెల్లం చేతుల మీదగా అందజేత...**

భద్రాచలం ఆర్సి సూర్య (మేజర్ న్యూస్):–భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రవాణా సౌకర్యం లేని ఏజెన్సీ మారుమూల గిరిజన గ్రామాల నుండి ప్రతిరోజు పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసించి ఉన్నత ఫలితాలను సాధించిన విద్యార్థినిలకు నీతి అయోగ్ అవార్డు నిధుల నుండి జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ చొరవ ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థినిలకు సైకిళ్లు పంపిణీ చేయడం జరిగిందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. గురువారం దుమ్ముగూడెం మండలం లోని నర్సాపూర్ గ్రామంలోని సూది రెడ్డి, నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ స్కూల్ ఆవరణలో నీతి అయోగ్ అవార్డు నిధుల నుండి 54 మంది బాలికలకు ఐటీడీఏ పీవో బి. రాహుల్ తో కలిసి ఎమ్మెల్యే సైకిళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుమూల గిరిజన గ్రామాలలో నిరుపేదలైన విద్యార్థినిలు ప్రతిరోజు పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసించి అత్యుత్తమ ఫలితాలు సాధించడం వలన ఈ పాఠశాలకు చాలా గొప్ప పేరు ఉందని, హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు కూడా పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి క్రమశిక్షణతో పాటు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం కూడా విద్యార్థినీ విద్యార్థుల చదువు కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుందని, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పాటుపడుతున్న గురువులకు ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. అనంతరం ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనీ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీలకు ఆనాటి కలెక్టర్ల చొరవతో దాదాపు 300 సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందని, రవాణా సౌకర్యం లేని మారుమూల గిరిజన గ్రామాల నుండి విద్యార్థినిలు చాలా శ్రమపడి పాఠశాలకు వచ్చి చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధించిన తీరును ప్రస్తుత జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గమనించి విద్యార్థినిలు మరియు వారి తల్లిదండ్రుల అభిప్రాయాలతో ఒక అద్భుతమైన డాక్యుమెంటరీని తయారు చేయించి, నీతి అయోగ్ వెబ్సైట్లో పొందుపరచడంతో "యూజ్ కేస్ ఛాలెంజ్"అనే కార్యక్రమంలో ఈ వీడియో డాక్యుమెంటరీ ప్రదర్శించబడి పలువురి ప్రశంసలతో పాటుగా ఉత్తమ పురస్కారాన్ని పొందిందని, ఈ పురస్కారంతో పాటుగా నీతి అయోగ్ వారు జిల్లా కలెక్టర్ ను అభినందిస్తూ 3 లక్షల రూపాయల నగదు బహుమతిని ప్రకటించారని, ఈ డబ్బును ప్రస్తుత జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిల చదువుకి ఉపయోగపడాలనే గొప్ప సంకల్పంతో 54 సైకిల్ లను జిల్లా పరిషత్ హై స్కూల్ నర్సాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ పర్ణశాల విద్యార్థినిలకు మా చేతులు మీదుగా అందించడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలుపుతూ విద్యార్థినిలు బాగా చదువుకొని తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ అధికారి సంజీవరావు నవనీత్, మండల అభివృద్ధి అధికారి వివేక్, మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పూజారి రత్నకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి దివ్యాంగ పిల్లల ఆటల పోటీలో సత్తా చాటిన "అనురాధ"




**–అభినందించిన ఎంఈఓ కృష్ణయ్య**



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –ఈనెల 17న జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి దివ్యాంగ పిల్లల ఆటల పోటీల్లో మండలంలోని చాతకొండ హై స్కూల్ చదువుచున్న విద్యార్థిని అమేరా అనురాధ భద్రాద్రి జిల్లా తరఫున పాల్గొని సత్తా చాటింది. రాష్ట్రస్థాయి షాట్ పుట్ విభాగంలో –రన్నర్ గా లాంగ్ జంప్ విభాగంలో –రన్నర్ గా మరియు మ్యూజికల్ చైర్ లో విన్నర్ గా నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహుమతి ప్రధానోత్స కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి పి. కృష్ణయ్య, ఎంపీపీ ఎస్ ఇందిరానగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. తిరుపతమ్మ పాల్గొని అనురాధను అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పిల్లల అభివృద్ధికి ఆటల పోటీలు ఎంతగానో తోడ్పడుతాయని తమ దివ్యంగాత్వాన్ని జయించి రాష్ట్రస్థాయిలో బహుమతిని తెచ్చుకోవడం లక్ష్మీదేవిపల్లి మండలానికి మంచి పేరు తీసుకొచ్చినందుకు అనురాధను ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా తిరుపతమ్మ మాట్లాడుతూ పిల్లల వికాసాభివృద్ధికి ఆటల పోటీలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. లక్ష్మీదేవి పల్లి మండలం స్పెషల్ ఎడ్యుకేటర్ జంగం సుమన్ మాట్లాడుతూ పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆట పోటీల యందు తమ ప్రతిభను చూపెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జానకి ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా జిల్లా నుంచి పాటిస్పేట్ చేసినటువంటి అందరి పిల్లలలో మన అనురాధనే మన జిల్లాకు ఎక్కువ బహుమతులు తీసుకొచ్చిందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్పి స్వప్న, ఉపాధ్యాయులు ఏ నందిని, ఎం మురళి, నాగరాణి , సి అర్ పి నాగరాజు ఉపాధ్యాయులు, అండ్ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగట్ల వీరయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ సేవ



**–లయన్స్ క్లబ్ ఆఫ్ స్టార్ ప్రెసిడెంట్ సత్య ప్రకాష్ చేతుల మీదుగా ప్రారంభం**

అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–అశ్వాపురం మండల కేంద్రానికి చెందిన నల్లగట్ల వీరయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ సేవను ఘనంగా ప్రారంభించారు. ఈ సేవలను మణుగూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్టార్ ప్రెసిడెంట్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో మణుగూరు, అశ్వాపురం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమయానికి వైద్యసహాయం అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే లక్ష్యంతో ఈ సేవను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ అంబులెన్స్ సేవను అందుబాటులోకి తీసుకువచ్చిన నల్లగట్ల వీరయ్య మెమోరియల్ సంస్థకు మండల ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజలకు అత్యవసర సమయంలో అండగా నిలిచే ఈ సేవ సమాజానికి ఎంతో ఉపయోగకరమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## సమాచారం గ్రూప్ సభ్యులు చేయూత

**–చిన్నారి వైద్యానికి 43,000/– వేలు ఆర్థిక సాయం**

**–ఎస్ఐ రామకృష్ణ చేతల మీదుగా పాప తల్లిదండ్రులకు అందజేత**

భద్రాచలం ఆర్ సి సూర్యా (మేజర్ న్యూస్)– భద్రాచలం పట్టణానికి చెందిన వెలిశాల అభిలాష్, స్రవంతి లకు "నిత్య శ్రీ" అనే మూడు (3) సంవత్సరాల పాప ఉంది. పాప పుట్టిన మూడవ నెల నుండి తలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతుంది. అభిలాష్ గోదావరి కరకట్ట వద్ద ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్నాడు. అద్దె ఇంట్లో ఉంటూ అవస్థలు పడుతూ పాపకు వైద్యం చేపిస్తున్నాడు. ఈ విషయం తెలిసిన సమాచారం గ్రూప్ అడ్మిన్ (ఆంధ్రప్రభ జర్నలిస్ట్) రాజా కిరణ్ సభ్యుల సహకారంతో 43,000/– వేల నగదును, గురువారం స్థానిక కిరణ్ ఫ్లెక్స్ షాప్ వద్ద పట్టణ ఎస్ఐ రామకృష్ణ చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ... 2018 నుంచి గ్రూప్ ద్వారా సేవ కార్యక్రమాలు చేస్తున్న గ్రూప్ సభ్యులకు, అడ్మిన్ రాజా కిరణ్ కొనియాడారు. ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని చిన్నారి పేద పిల్లలకు అండగా నిలవాలని ఆయన సూచించారు. చిన్నారి పాప వైద్యానికి సహకరించిన సమాచారం గ్రూప్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కుంజా సంతోష్, మీసాల గోపి, నాగరాజు, ప్రసాద్ పులి తో పాటు పలువురు పాల్గొన్నారు.'



# ఏరియాలో ఖాళీగా ఉన్న పోస్టుల నియామకానికి రాత పరీక్షలు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)– కొత్తగూడెం ఏరియాలో ఖాళీగా ఉన్న "02" శాంప్లింగ్ మజ్దూర్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసంఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా 104 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవడం జరిగింది.అందులో 92 మంది గురువారం నిర్వహిస్తున్న వ్రాత పరీక్షకు హాజరుకావడం జరిగింది.అలాగే "03" డంప్ మెన్,ట్రిప్ మెన్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా 10 మంది దరఖాస్తులు చేసుకున్నారు.వారిలో గురువారం 09 మంది వ్రాత పరీక్షకు హాజరయ్యారు."09" జనరల్ అసిస్టెంట్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా 10 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వారిలో ముగ్గురు ప్రాక్టికల్ టెస్ట్ కు హాజరుకావడమైనది.ఈ పరీక్ష నిర్వహణ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశానుసారం ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి పర్యవేక్షణలో ఎజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు ఆధ్వర్యంలో సంబంధిత విభాగాధిపతుల అధ్యక్షతన, జివిటిసి మేనేజర్ జి లక్ష్మణ్ సహకారంతో జివిటిసి, రుద్రంపూర్ నందు నిర్వహించుకోవడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి హాజరై ఈ వ్రాత పరీక్ష ఏర్పాటుచేసిన ఎగ్జామ్ పేపర్‌ను ఎగ్జామ్ రాయడానికి వచ్చిన ఉద్యోగుల సమక్షంలో ఓపెన్ చేసి వారికి ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వహిస్తున్న వ్రాత పరీక్ష, ప్రాక్టికల్ టెస్ట్ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని ఉద్యోగులు ఎటువంటి ప్రలాభాలకు పోకుండా వారికిచ్చిన ఎగ్జామ్ పేపర్ ను కాపీ కొట్టకుండా రాయాలని అన్నారు. అలాగే జనరల్ అసిస్టెంట్ ప్రాక్టికల్ టెస్ట్ కు వచ్చిన ఉద్యోగులకు బేస్ వర్క్ షాప్ వెంకటేష్ గని కోల్ మైన్స్ లో డంపర్ వాహనం, సంబంధిత హెవీ ఎర్త్ మూవింగ్ మిషనరీ లకు సంబంధించి రక్షణ తో కూడిన పని తీరు ఎలా చేయాలో అని వారికి ప్రాక్టికల్ టెస్ట్ లో ప్రశ్నలు అడిగారు. అలాగే హెచ్ఈఎంఎం యొక్క పనితీరు విధానాలపై ప్రశ్నలు అడిగి సరైన సమాధానాలు, హెచ్ఈయంయం పనికి తగిన ప్రావీణ్యం, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ పరీక్ష పూర్తి పారదర్శకంగా నిర్వహించినందుకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఈ పరీక్ష నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఎజిఎం (పర్సనల్) జీవి. మోహన్ రావు, డిజిఎం( ఐఈడి) ఎన్ యోహన్, . వెంకటేశ్వర్లు, డివై ఎస్ఈ ఏ ఉపేందర్ బాబు, జి.వి.టి.సి మేనేజర్ జి.లక్ష్మణ్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అండ్ ఇంచార్జ క్వాలిటీ డిపార్ట్మెంట్ యు. అభిలాష్, జి.వి.టి.సి కార్యాలయ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, , రాత పరీక్ష ఓ ప్రాక్టికల్ టెస్ట్ రాయడానికి వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# సమగ్ర సస్యరక్షణ పైన మానవ వనరుల శిక్షణ



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ రైతు వేదిక లో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రింత్వ వారి కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం (సిఐపిఎంసి) హైదరాబాద్ ఆధ్వర్యంలో రైతుల కు వరి, మొక్కజొన్న, ఇతర రబీ పంటలలో సమగ్ర సస్య రక్షణ పైన మానవ వనరుల శిక్షణ (హెచ్ఆర్‌డి) నిర్వహించినట్లు గురువారం వ్యవసాయ అధికారులు తెలిపారు.సిఐపిఎంసి హైదరాబాద్ ఇన్చార్జి వెంకటరెడ్డి, ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మాట్లాడారు. రైతుల కోసం కేంద్రీయ సమగ్ర సస్య రక్షణ కేంద్రం, హైద్రాబాద్ నుంచి చేపడుతున్న పొలంబడి, వంటి రెండు , ఐదు రోజుల వివిధ రకాల శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు. అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ శంకర్ మాట్లాడుతూ సమగ్ర సస్య రక్షణ పద్ధతులైన బంతి, ప్రొద్దు తిరుగు లాంటి ఎర పంటలు, తూనీగ, గొల్లభామ, పెంకు పురుగు, తేనెటీగ, సాలె



పురుగు, అల్లిక రెక్కల పురుగు లాంటి మిత్ర పురుగులు, ట్రైకోగ్రామ గుడ్డు పరాన్న జీవుల గురించి వివరించి, రైతుల ద్వార మిత్ర పురుగు, శత్రు పురుగుల గ్రూప్ డైనమిక్స్ గ్రూప్ యాక్టివిటీ చేయించారు. హెన్నప్పగౌడ (ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్) విత్తన శుద్ధి ఉపయోగాలు గురించి వివరించి డెమో చూపించారు. వెంకట రెడ్డి ఎన్‌పిఎస్ఎస్ అనే కేంద్ర ప్రభుత్వ రూపొందించిన, మొబైల్ యాప్ సస్య రక్షణలో ఏ విధంగా వాడాలో వివరించారు. జిల్లావ్యవసాయ శాఖ అధికారి బాబూరావు మాట్లాడుతూ,రైతులు తప్పనిసరిగా, సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటించాలన్నారు. టేకులపల్లి మండల వ్యవసాయ అధికారి. అన్నపూర్ణ , వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రావణి , రమేష్‌లు రైతులకు మార్గదర్శనం చేశారు. క్షేత్ర ప్రదర్శనలో భాగంగా వ్యవసాయ క్షేత్రం లో, లింగకర్షక బట్టలు పెట్టి, వాటి వాడకాన్ని రైతులకు వివరించారు. మొక్కజొన్న పొలం లో మిత్రపురుగులైన రెడువిడ్ పురుగులను, ట్రై కోకార్డ్ లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో 100మంది వరకు రైతులు, పురుగుమందుల డీలర్లు, వ్యవసాయ శాఖఅధికారులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ వేడుకలు

- చత్రపతి శివాజీ చరిత్రలో అపూర్వమైన యోధుడు
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. వసంత్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ భారత చరిత్రలో అపూర్వమైన యోధుడు, ధైర్యవంతుడైన వీరుడు, ప్రజాహిత పరిపాలనకు ప్రతీకగా నిలిచిన మహానుభావుడని తెలిపారు. స్వరాజ్య స్థాపన కోసం ఆయన చేసిన త్యాగాలు, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్, కె. చిన్నికృష్ణ, అడపాల పార్వతి తదితరులు పాల్గొన్నారు. అలాగే సీనియర్, యువ న్యాయవాదులు భారీ సంఖ్యలో హాజరై శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు.సమావేశంలో ప్రసంగించిన వక్తలు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత స్ఫూర్తి, ధైర్యం, న్యాయపరమైన పరిపాలన లక్షణాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు

## గుడివాడ నాగేశ్వరరావు ఆకస్మిక మృతి

–మిత్రుని పాడే మోసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) –చిరకాల మిత్రుడు, శ్రేయోభిలాషి అయిన గుడివాడ నాగేశ్వరరావు ఆకస్మిక మృతి పట్ల ఇల్లందు ఎమ్మెల్యే కోరం కన కయ్య దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోశారు.ఇల్లందు జగదంబ సెంటర్లో షాలిమార్ హెయిర్ సెలూన్ యజమాని అయిన గుడివాడ నాగేశ్వరరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో ఖమ్మం లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందారు. మున్సిపల్ ఎన్నికల పనులన్నీ ముగించుకున్న అనంతరం విశ్రాంతి కోసం హైదరాబాద్ వెళ్ళిన కోరం కనకయ్యకు గుడివాడ నాగేశ్వరరావు మరణ వార్త తెలియడంతో హుటాహుటిన హైదరాబాద్ నుంచి బయలుదేరి ఇల్లందు చేరుకున్నారు. కడసారిగా అశ్రు నయనాలతో తన బాల్యమిత్రుని పార్థివ దేహాన్ని చూసి కన్నీటి పర్వంతమయ్యారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోశారు. ఈ సందర్భంగా ఆయన గుడివాడ నాగేశ్వరరావు తో తనకున్న అనుబంధాలను గుర్తు చేసుకుంటూ మంచి మిత్రుని కోల్పోయానని ఆవేదన చెందారు. 40 ఏళ్ల తన రాజకీయ చరిత్రలో జగదంబ సెంటర్లోని షాలిమార్ హైర్ సెలూన్ షాపు ఒక అడ్డగా ఉండేదని, ఎప్పుడు ఎక్కడికి వెళ్లి వచ్చినా కాసేపుఅక్కడ సేద తీరేవాడినని, ఊర్లో రాజకీయాలను, మంచి చెడులను గురించి నాగేశ్వరరావు తనతో చెప్పేవాడన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, ఏఎంసి చైర్మన్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ చైర్మన్ జానీ పాషా, ఇల్లందు బ్రాంచ్ మాజీ ఉపాధ్యక్షులు కళ్లెం కోటిరెడ్డి, కేంద్ర కమిటీ మాజీ సభ్యులు కొండూరీ చిన్న, టిపిసిసి సభ్యులు ఎస్కే జానీ, గుడివాడ వీరభద్రం, నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించడమే నా లక్ష్యం

–ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– సామాన్య కుటుంబాల మహిళల వివాహ సమయంలో ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని పథకాలు ఆ కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ అశ్వారావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. మండలానికి చెందిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఏదో ఒక విధంగా లబ్ధి చేకూర్చటానికి నిరంతరం పనిచేస్తున్నట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల నాయకులు, వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.